ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 115
పేజీలు : 3

మంగళవారం, జనవరి 13, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సామినేని హత్య కేసు కోర్టులో పోలీసుల పిటిషన్



**టీ మీడియా,జనవరి12,ఖమ్మం:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీపీఎం నాయకుడు సామినేని రామారావు హత్య కేసు దర్యాప్తులో ఖమ్మం పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో అనుమానితులు, సాక్షులు సహా మొత్తం 24 మందికి లై డిటెక్టర్ (పాలిగ్రాఫ్) పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా అభ్యర్థిస్తూ ఖమ్మం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పరీక్షల కోసం పోలీసులు అభ్యర్థించిన 24 మందిలో కాంగ్రెస్, సీపీఎం పార్టీలకు చెందినవారు ఉండడం గమనార్హం.గత అక్టోబర్ 31వ తేదీన సీపీఎం నాయకుడు సామినేని రామారావు ఆయన స్వగ్రామమైన చింతకాని మండలం పాతర్లపాడులో దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటి వరకు పురోగతి లభించలేదు. పలువురు ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు సహా సుమారు 30 మంది వరకు టీంలుగా వేర్వేరు కోణాల్లో దర్యాప్తు జరిపినప్పటికీ, హత్యకు గల కారణాలు మాత్రం ఇప్పటి వరకు రూఢీ కాలేదు. హంతకులెవరనేది దర్యాప్తులో తేలలేదు.ఈ నేపథ్యంలోనే ఖమ్మం జిల్లా పోలీసు శాఖ 24 మందికి లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతించాలని కోర్టును అభ్యర్థించింది. ఇటువంటి పరీక్షల అంశంలో అనుమానిత వ్యక్తులుగాని, సాక్షులుగాని అంగీకరించాల్సి ఉంటుంది. అప్పుడే ఆయా

మిగతా 3లో

## వారం పాటు మేడారం

# మహా జాతర

- రెండు వారాల ముందే తిరుగువారం
- పండుగతో ముగింపు

**టీ మీడియా,జనవరి12,ములుగు బ్యూరో :** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో వన దేవతలు సమ్మక్క, సారలమ్మ మహా జాతర సమీపిస్తోంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆరు నెలల కిందటే పూజారులు మూహూర్తం ఖరారు చేశారు. మహా జాతరకు రెండు వారాల ముందే మేడారంలోని సమ్మక్క గుడిలో కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో పూజారులు గోప్యంగా పూజలు నిర్వహిస్తారు. ఇవి వారం రోజుల పాటు కొనసాగుతాయి.

### ఉత్సవాల ప్రారంభం ఇలా

మహా జాతరకు సరిగ్గా రెండు వారాల ముందుగానే అంటే జనవరి 14న గుడిమెలిగే పండుగను నిర్వహిస్తారు. దేవతలకు ధూపదీపాలతో పూజలు చేసి, నైవేద్యాలు సమర్పిస్తారు. జనవరి 21న మండమెలిగే పండుగ నిర్వహించి, మహా జాతరను విజయవంతంగా నిర్వహించే శక్తిని ప్రసాదించాలంటూ పూజారులు దేవతలను



ప్రార్థిస్తారు. ఈ రెండు పండుగలతో ఉత్సవాలు మొదలైనట్లు భావిస్తారు.మహా జాతర ప్రారంభమైన సరిగ్గా వారానికి అంటే ఫిబ్రవరి 4న నిర్వహించే తిరుగువారం పండుగతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. ఇది పూర్తిగా పూజారుల పండుగ. మహా జాతర పూజల విషయంలో పొరపాట్లు జరిగితే మన్నించాలంటూ దేవతలను వేడుకుంటారు. పూజారులందరూ కుటుంబాల సమేతంగా మొక్కులు తీర్చుకుంటారు. ఆదివాసీలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులకు దేవతల దర్శనం చేయిస్తారు.



# రైతులకు ఆదాయం పెరగాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**టీ మీడియా,జనవరి12, ఖమ్మం:**సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారురైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వీక్షకులను ఆకట్టుకునేలా ముగ్గుల పోటీలు




-మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి

-బహుమతులు ప్రధానం

**టి మీడియా,జనవరి 12,ఖమ్మం రూరల్:**వీక్షకులను ఆకట్టుకునేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి సతీసమేతంగా, సోమవారం ఏదులాపురంలోని సాయి ప్రభాత్ నగర్ లో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి సంక్రాంతి పండుగ సందర్భంగా సిరి సంపదలతో, అష్ట ఐశ్వర్యాలతో ప్రజలు నవ్వుతూ సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో 840 మంది మహిళలు పాల్గొన్నారని, ప్రతి ముగ్గు ఒకటికి మించి ఒకటి అద్భుతంగా ఉన్నాయని మంత్రి ప్రశంసించారు.రోడ్డు భద్రత, ఆడపిల్లల రక్షణ, రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అందరికీ తెలియజేసేలా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే మహిళలకు చాలా సంతోషం కలుగుతుందని అన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి జడ్జిలుగా వ్యవహరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నిస్వార్థంగా ముగ్గుల పోటీలలో విజేతలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి అనేక ఆలోచనలతో ముగ్గుల పోటీల్లో మహిళలు ముగ్గులు వేసారని, సేవ్ ది గర్ల్ చైల్డ్, త్రాగి వాహనాలు నడప రాదు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, దేశ ఆర్మీ మొదలగు వైవిధ్యమైన కాన్సెప్ట్ లతో ముగ్గులు వేసిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## టి మీడియా 2026 క్యాలండర్ ఆవిష్కరణ చేసిన తహసీల్దార్

**టి మీడియా,జనవరి 12, ఖమ్మం రూరల్:**

సోమవారం ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాం ప్రసాద్ స్థానిక వారి కార్యాలయంలో టి మీడియా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో టి మీడియా సంస్థలు పాత్ర కీలకంగా ఉన్నాయని అన్నారు. ఆ కృషి లో విలేకరులు ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టి మీడియా రూరల్ ప్రతినిధి గోపి తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన గ్రామ సర్పంచ్

**టీ మీడియా, జనవరి 12, తిరుమలాయపాలెం:**రెవెన్యూ జిపిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ షేక్ గౌస్ అజీజ్ మాతృమూర్తి అయిన ఐనటువంటి షేక్ పుతిలి భీ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో తుది శ్వాస విడిచారు మృతి వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ గూడూరు ఉపేందర్ వార్డు సభ్యులు నల్లగట్టు శ్రీనివాస్, కుదరల మధు ధర్మపురి నాగరాజు కొత్తపల్లి రవి ధర్మపురి భవాని గుండా ఆంజనేయులు ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ షేక్ పుతిలి బి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలేసి నివాళులర్పించారు. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు కలుగచేస్తూ మన కాకరవాయి నూతన గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున నివాళులు అర్పించడం జరిగినది.



## అద్దె భవనంలో తహసిల్దార్ కార్యాలయం

**శాశ్వత భవనం ఏర్పాటుచేయాలనీ వినతి**

**టీ మీడియా,జనవరి12, తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ కార్యాలయం అరకొర వసతులత అద్దె భవనంలో నడుస్తుంది. నిత్యం పదుల సంఖ్యలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజానీకానికి కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. సరైన పార్కింగ్ సౌలభ్యం లేదు, టాయిలెట్ సౌకర్యం లేక, ప్రజానీకం ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే సొంత భవనం మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సుద్ధవాగు తండ సర్పంచ్, సామాజిక కార్యకర్త ఆర్మీ రవి.సాక్ష్యత్తు రెవిన్యూ మంత్రి ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గంలోనే ఇలా ఉంటే రాష్ట్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో వసతుల గురించి మనం అర్థం చేసుకోవచ్చని రవి అన్నారు. శాశ్వత భవనం ఏర్పాటుచేయాలనీ అప్పటివరకు ఆఫీస్ కి వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుక

**టి మీడియా,జనవరి12,భద్రాచలం:**స్వామి వివేకానంద 164 జయంతి వేడుకలు భద్రాచలం పట్టణంలో గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం బ్రేక్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి12 వ తేదీన భారతదేశంలో స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో యువజన సంఘాలు ఆయన జీవిత బోధనలు స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి, సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారుతి కాలేజ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య, బీజేపీ నాయకులు కుంజా ధర్మ మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# చైనా మాంజాలపై ఉక్కుపాదం



**చైనా మాంజలు విక్రయిస్తే**

**కఠిన చర్యలు తప్పవు.**

**గాలిపటాలు విక్రయిస్తున్న దుకాణాలపై**

**ఎస్సై బైరు గోపి ఆకస్మిక తనిఖీలు**

**టీ మీడియా,జనవరి12, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కేంద్రంలో గాలిపటాలు విక్రయిస్తున్న దుకాణాలపై కారేపల్లి ఎస్సై బైరు గోపి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చైనా మాంజాల వల్ల వాహనదారులు, చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఆకాశంలో సంచరించే పక్షులు ఈ దారాలకు చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పిట్టగోడలు లేని దాబాలపై పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో కిందపడే ప్రమాదం ఉందని పేర్కొంటూ, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు భద్రతను దృష్టిలో ఉంచుకుని చట్టవిరుద్ధమైన చైనా మాంజాలను ఉపయోగించకుండా సహకరించాలని ఎస్సై బైరు గోపి కోరారు.

# వివేకానందుడి స్ఫూర్తిని కలిగి ఉండాలి

**ఎస్సై షాహిన్**

**టి మీడియా,జనవరి 12,ఖమ్మం:** నగరంలోని జిల్లాగ్రంథలయంలో మేరాయువ భారత్ ఖమ్మం జిల్లా మరియు ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి పురస్కరించుకొని యువతీ యువకులకు వ్యాచ రచన పోటీలు మరియు ర్యాలీ నిర్వహించారు . జిల్లా గ్రంథలయంలో నిర్వహించిన జాతీయ యువజనోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం షీ టీమ్స్ ఎస్ఐ షాహిన పాల్గొని వివేకానందుడి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగం సంపాదించాలంటే కొన్ని సూత్రాలు ఉండాలని ఉద్యోగం రాకపోతే ప్రతి వ్యక్తికి ఏదో ఒక ప్రత్యేకమైన కల ఉంటుందని దాన్ని వెలికి తీసి దానిపై సాధన చేయాలన్నారు . పోక్సో వంటి కఠినమైన చట్టాల గురించి వివరించారు . యువతీ




యువకులకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు . అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు . మొదటి బహుమతి జి.దమ్లా నాయక్ , రెండవ బహుమతి పగడాల వెంకటేష్ , మూడవ బహుమతి ఆర్.పి కుంజన్ లు గెలుపొందారు . ఈ కార్యక్రమంలో మై భారత్ అకౌంట్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ కమరతపు భాను చందర్ ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్ , జాయింట్ సెక్రటరీ గోగుల చంద్ర శేఖర్ , లైబ్రరీ అధికారి బీ.బాబు , వాలంటీర్స్ గోగులోత్ నరేందర్ , బరావత్ మోహన్ లాల్ , పి రవీందర్ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు .



## అండగా ఉంటాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**టి మీడియా, జనవరి12, ఖమ్మం రూరల్:** అధైర్య పడవద్దు మీ సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలోని మిత్ర కార్ షోరూమ్ ఎదుట కార్మికులు, ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. దీనికి సిపిఐ జిల్లా సమితి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలను చేసి సాధించిందన్నారు. కానీ ప్రస్తుత అధికార పాలకులు వీటిని నిర్వీర్యం చేస్తూ కార్మికుల పొట్ట ధ్వజమెత్తారు. వాస్తవానికి కార్మిక హక్కుల నిబంధనల ప్రకారం షోరూం ఎత్తివేయడం కుదరదని, అయినప్పటికీ ఈ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే పెండింగ్, వేతనం, బోనస్ ,ఇన్సెంటివులు, గ్రాటివిటీ చట్టబద్ధంగా వెంటనే చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు . అలాగే ఉద్యోగులందరికీ ఉపాధి కల్పించాలన్నారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై పాదం

## ముమ్మరంగా వాహన తనిఖీలు

**టీ మీడియా,జనవరి12, చింతూరు:**చింతూరు లో పోలీసు సిబ్బంది స్టేషన్ ఎదుట ముమ్మరంగా వాహన తనిఖీలు సోమవారం నిర్వహించారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మందంజలో ఉంచాలనే ఉద్దేశంతో రాష్ట్ర హెూంమంత్రి, వంగలపూడి అనిత, జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్,ఎ ఎస్పి బొడ్డు హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా ఉంచడానికి చింతూరు సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ఒరిస్సా నుండి ఆంధ్రప్రదేశ్ కు, భద్రాచలం వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రానికిఆనుకొని ఉన్న పోలీసు సర్కిల్ అయిన చింతూరు లో గంజాయి రవాణా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక సిబ్బందితో ప్రతిరోజు చింతూరు, మోతుగూడెం, డొంకరాయి పోలీస్ స్టేషన్ ల ఎదుట వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనుమానం వచ్చిన వ్యక్తుల వేలిముద్రలను ఆన్లైన్ ద్వారా పరీక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐలతో పాటు ప్రత్యేక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## గోడౌన్ లను తనిఖీ చేసిన గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**టీ మీడియా,జనవరి12, కోదాడ:** సూర్యాపేట జిల్లా,కోదాడ నియోజకవర్గం దోరకుంట గోడౌన్ లోని సన్న రకం బియ్యాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు..బియ్యం నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు.. గోడౌన్ ల నిర్వహణ,వసతులతో పాటు ఎగుమతులు,దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు..బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని ఉద్యోగులకు సూచించారు.. గోడౌన్ తనిఖీ కి విచ్చేసిన చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి గోడౌన్ ఇంచార్జ్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు..ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు,ఆర్.యం.వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమైన తేదీలు

**జనవరి 14 : గుడిమేలిగే పండుగ,జనవరి 21 :** మండమెలిగే పండుగ, జనవరి 27 : మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచిపగిడిద్దరాజు మేడారానికి పయనం.అదే రోజు తాడ్వాయి మండలం కన్నెపల్లి నుంచి జంపన్న బయలుదేరి మేడారంలోని గద్దెకు చేరుకుంటారు.జనవరి 28 : కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత, ఏటూరు నాగాగరం మండలం కొండాయి నుంచి గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన పగిడిద్దరాజులు గద్దెకు చేరుకుంటారు.జనవరి 29 : సమ్మక్క దేవత చిలుకలగుట్ట నుంచి బయలుదేరి గద్దెపైకి చేరుకుంటారు.జనవరి 30 : భక్తుల ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకోవడం.జనవరి 31 : దేవతల వన ప్రవేశం.ఫిబ్రవరి 4 : తిరుగువారం పండుగ, మహా జాతర ఉత్సవాల ముగింపు.



## రహదారి విస్తరణ పనులు పునః ప్రారంభం

**టీ మీడియా,అశ్వాపురం, జనవరి 12:** అశ్వాపురం గ్రామపంచాయతీ లోని గల మెయిన్ రోడ్డు విస్తరణ పనులను అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ పర్యవేక్షించారు, ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను ఈ రోజ మొదలు పెట్టినారు. దుమ్ము, ధూళితో కొన్ని నెలలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నా అశ్వాపురం వ్యాపారస్తులకు, గృహస్థులకు ఈ రోజు నుంచి విముక్తి కలిగింది అని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మరియు ఆర్ అండ్ బి అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసిమారు. ఇట్టి కార్యక్రమంలో అశ్వాపురం ఉపసర్పంచ్ శ్రీ తుళ్లూరు ప్రకాష్ రావు,డి.ఈ సతీష్ ,ఏ.ఈ శ్రవణ్, కాంట్రాక్టర్ సురేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## సామినేని హత్య

**మొదటిపేజీ తరువాయి**

పరీక్షలకు కోర్టు అనుమతించే అవకాశమున్నట్లు సమాచారం. పోలీసులు దాఖలు చేసిన ఈ పిటిషన్ పై మొత్తం 24 మందిలో ఆరుగురు మాత్రమే ఇప్పటి వరకు లై డిటెక్టర్ పరీక్షలకు అంగీకరించారు. దీంతో వారికి ఆయా పరీక్షలు నిర్వహించేందుకు పోలీసులు వారిని బెంగళూరుకు సోమవారం తరలించారు.

## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మంగిలాల్ నాయక్



**టీ మీడియా,జనవరి12, సింగరేణి (కారేపల్లి):**కాంగ్రెస్ సేవాదల్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా బాణోత్ మంగిలాల్ నాయక్ ను సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సోమవారం నియమించారు. మంగిలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచ్ గా ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారుఅనిఅన్నారు.ఈ సంధర్భంగా మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని.ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. తనకు పదవి రావడం పట్ల జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు , సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు శయాద్ గౌస్ లకు ధన్యవాదాలు తెలిపారు.



## వీబీజీ రామ్‌జీ వద్దు - ఉపాధి గ్యారెంటీ కావాలి వ్యకాస

**టీ మీడియా,జనవరి12,సింగరేణి(కారేపల్లి):** పేదలకు ఉపాధీ దూరం చేసే వీబీజీ రామ్‌జీ వద్దని ఉపాధికి గ్యారంటీ ఇచ్చే ఈజీఎస్‌ను పునరుద్ధించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం వ్యకాస ఆధ్వర్యంలో వీబీజీ రాంజీను రద్దు చేసి మహత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని గ్రామపంచాయతీలో తీర్మానించాలని కోరుతూ కోమట్లగూడెం సర్పంచ్ ఎర్రిపోతు జయసుధ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కేసగాని ఉపేందర్ మాట్లాడుతూ వామపక్ష మద్దతు కేంద్ర యూపీఏ 1 ప్రభుత్వం 2005లో ఉపాధీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు పని దొరకడం ఆవాస ప్రాంతల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కి తూట్లు పొడిచి స్కీమ్ పేరుతో పేదలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం వార్డు సభ్యులు ఈసం వెంకటేశ్వర్లు, కేసగాని నీలిమ, కళ్యాణపు వెంకటేశ్వర్లు, నాగమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## భాగ్యనగర్‌తండాలో పారిశుధ్య పనులు

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**సర్పంచ్ హిరాలాల్**

**టీ మీడియా,జనవరి12, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచ్ బానోత్ హిరాలాల్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపుల చెత్త, పిచ్చి మొక్కలను జీపీ వర్కర్ల చేత తొలగింపచేశారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానికి గ్రామపంచాయతీ నుండి అన్ని విధాల సహకరిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించి చెత్త రోడ్డుపై వేసిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి పెంద్ర అనిల్, గ్రామపెద్దలు ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు

**మాజీ ఎంపీపీ మండల రాము**

**టీ మీడియా,జనవరి12, ఇల్లందు**

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు తరాలకు భద్రతని నేడు నాటిన ఒక మొక్క రేపటి జీవనానికి ఆధారమని మండల మాజీ ఎంపీపీ మండల రాము అన్నారు. ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఆరో రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లతో ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ ఆదేశాల మేరకు, స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ అధ్యక్షతన రన్ ఫర్ స్వదేశీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలురు, బాలికలకు వేర్వేరుగా రన్నింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు ఫస్ట్, సెకండ్ బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ షారుక్ ఇమ్రాన్, గ్రామ ప్రజలు దండుగుల శివకుమార్, రామ్ అక్క, వెంకటేష్, భరత్, జ్ఞానదీప్, సందీప్, సిద్ధు, రాజేష్, ఆదిత్య మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

